Test Paper : **I**

Test Subject : **GENERAL PAPER**

Test Subject Code : **A-00-01**

Test booklet Code : **X**

Test Booklet Serial No. : ____________________

OMR Sheet No. : ____________________

Hall Ticket No. | | | | | | | | | |

(Figures as per admission card)

Hall Ticket No. ____________________

(In words)

**Name & Signature of Invigilator**

Name : ____________________ Signature : ____________________

**Paper : I**

**Subject : GENERAL PAPER**

Time : 1 Hour 15 Minutes Maximum Marks : 100

Number of Pages in this Booklet : **24** Number of Questions in this Booklet : **60**

## Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of sixty (60) multiple-choice type of questions, out of which the candidate would be required to answer any fifty (50) questions. In the event of the candidate attempting more than fifty questions, the first fifty questions attempted by the candidate would be evaluated.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below** :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము అరవై (60) బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది. వాటి నుండి అభ్యర్థి ఏవైనా యాభై (50) ప్రశ్నలకు సమాధానాలను గుర్తించాలి. అభ్యర్థి యాభై ప్రశ్నలకన్నా ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు గుర్తించినట్లయితే మొదటి యాభై ప్రశ్నలకు గుర్తించిన సమాధానాలే మూల్యాంకనం చేయబడతాయి.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్ట స్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.
   **ఉదాహరణ :** (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

DO NOT WRITE HERE

X

# GENERAL PAPER

# జనరల్ పేపర్

## Paper – I

## పేపర్ – I

1. One of the following behaviour does not confirm to research ethics. Identify the behaviour

   (A) Copying passages from a book along with acknowledgement

   (B) Arriving at a generalisation which the researcher feels as truth even though data do not support it

   (C) Formulating hypothesis which is not confirmed by review of literature

   (D) Using statistical techniques in qualitative research

2. One of the following forums will be directly relevant for administrative actions

   (A) Seminar

   (B) Conference

   (C) Workshop

   (D) Symposium

1. కింది ప్రవర్తనలలో ఒకటి పరిశోధన నైతిక నియమావళికి అనుగుణమైంది కాదు

   (A) ఒక గ్రంథం నుండి పారాగ్రాఫులను కృతజ్ఞతలు చెప్పి నకలు చేయడం

   (B) దత్తాంశం సమర్థించనప్పటికే పరిశోధకుడు తాను సత్యమను కొన్న సాధారణీకరణాన్నే ప్రతిపాదించడం

   (C) సాహిత్య సమీక్ష రూఢిపరచని ప్రాకల్పనను రూపొందించడం

   (D) గుణాత్మక పరిశోధనలో సాంఖ్యక శాస్త్ర పద్ధతులను ఉపయోగించడం

2. పరిపాలనాత్మక చర్యలకు కింది ఫోరంలలో ఒకటి నేరుగా సంబంధించినది

   (A) సెమినార్

   (B) కాన్ఫరెన్సు

   (C) వర్క్‌షాప్

   (D) సింపోజియం

3. Quality of a good thesis is judged by three of the following four qualities

   (i) Coherence across objectives and findings

   (ii) Consistency between data, analysis and interpretation

   (iii) A comprehensive review of literature

   (iv) Number of references cited in the thesis

   (A) (i), (ii) and (iii)

   (B) (i), (ii) and (iv)

   (C) (ii), (iii) and (iv)

   (D) (i), (iii) and (iv)

4. Three of the following four attributes characterise research. Identify the one which is not an attribute of research

   (A) Research is purposive

   (B) Findings of research can be generalised for all contexts

   (C) Research is logical and objective

   (D) Research is based on accurate data

3. ఒక యోగ్యమైన సిద్ధాంత వ్యాస నాణ్యతను కింది నాలుగు ప్రమాణాల్లో మూడింటితో నిర్ణయించవచ్చు

   (i) లక్ష్యాలు ఫలితాల మధ్య పొందిక

   (ii) దత్తాంశం, విశ్లేషణ, వ్యాఖ్యానాల మధ్య స్థిరత్వం

   (iii) సాహిత్య సమగ్ర సమీక్ష

   (iv) సిద్ధాంత వ్యాసంలో పేర్కొన్న సంప్రదింపు రచనల సంఖ్య

   (A) (i), (ii) మరియు (iii)

   (B) (i), (ii) మరియు (iv)

   (C) (ii), (iii) మరియు (iv)

   (D) (i), (iii) మరియు (iv)

4. కింది వాటిలో నాలుగింటిలో మూడులక్షణాలు పరిశోధనా లక్షణాలు. పరిశోధనా లక్షణం కానిదాన్ని గుర్తించండి

   (A) పరిశోధన ఉద్దేశ్యపూరితమైనది

   (B) పరిశోధన ఫలితాలను అన్ని సందర్భాలకూ సాధారణీకరించవచ్చు

   (C) పరిశోధన తార్కికం, లక్ష్యాత్మకం

   (D) పరిశోధన ఖచ్చితమైన దత్తాంశం పై ఆధారపడి ఉంటుంది

**5.** Match the following :

| | I | | II |
|---|---|---|---|
| (a) | Experimental Method | (p) | Continuity of observations over time |
| (b) | Descriptive Method | (q) | Internal criticism of data |
| (c) | Historical Method | (r) | Stratified sample |
| (d) | Longitudinal Method | (s) | Equivalence of groups |

(A) (aq), (br), (cs) and (dp)

(B) (br), (cq), (dp) and (as)

(C) (cp), (dq), (as) and (br)

(D) (dq), (cp), (bs) and (ar)

**6.** Reorganise the following in an appropriate sequence

(i) Analysis and interpretation of data

(ii) Preparation of Research Report

(iii) Identification and selection of a problem

(iv) Formulation of a research design

(v) Collection of data

(A) (iii), (iv), (i), (ii) and (v)

(B) (iii), (iv), (i), (v) and (ii)

(C) (iii), (v), (iv), (i) and (ii)

(D) (iii), (iv), (v), (i) and (ii)

**5.** కింది వాటిని జతపరచండి

| | I | | II |
|---|---|---|---|
| (a) | ప్రయోగపద్ధతి | (p) | ఒకకాలవ్యవధిలో నిరంతర పరిశీలనలు |
| (b) | వర్ణన పద్ధతి | (q) | అంతర్గత దత్తాంశ విమర్శ |
| (c) | చారిత్రకపద్ధతి | (r) | స్తరీకృత నమూనా |
| (d) | దీర్ఘకాల పద్ధతి | (s) | సమూహాల సమత్వం |

(A) (aq), (br), (cs) మరియు (dp)

(B) (br), (cq), (dp) మరియు (as)

(C) (cp), (dq), (as) మరియు (br)

(D) (dq), (cp), (bs) మరియు (ar)

**6.** సరైన క్రమంలో కింది వాటిని అమర్చండి

(i) దత్తాంశ విశ్లేషణ, వ్యాఖ్య

(ii) పరిశోధన నివేదిక తయారీ

(iii) సమస్య గుర్తింపు, ఎంపిక

(iv) పరిశోధన ప్రణాళికా నిర్మాణం

(v) దత్తాంశ సేకరణ

(A) (iii), (iv), (i), (ii) మరియు (v)

(B) (iii), (iv), (i), (v) మరియు (ii)

(C) (iii), (v), (iv), (i) మరియు (ii)

(D) (iii), (iv), (v), (i) మరియు (ii)

7. Identify any three factors which contribute to effective teaching

(i) Art of communication

(ii) Subject mastery

(iii) Smart and handsome looks

(iv) Rapport with students

(A) (i), (ii) and (iii)

(B) (i), (iii) and (iv)

(C) (i), (ii) and (iv)

(D) (ii), (iii) and (iv)

8. Programmed instruction is based on the principles of learning which is known as

(A) Software learning

(B) Motivation

(C) Reinforcement

(D) Systematic programming

9. Sentence completion tests are objective type of tests which measure

(A) Recognition ability

(B) Sentence knowledge

(C) Association skill

(D) Recall ability

7. ప్రభావవంతమైన బోధనకు తోడ్పడే మూడు అంశాలను గుర్తించండి

(i) భావ ప్రసరణ కళ

(ii) విషయం పై పాండిత్యం

(iii) తెలివిగా, అందంగా కనిపించడం

(iv) విద్యార్థులతో సత్సంబంధం

(A) (i), (ii) మరియు (iii)

(B) (i), (iii) మరియు (iv)

(C) (i), (ii) మరియు (iv)

(D) (ii), (iii) మరియు (iv)

8. అభ్యసన సూత్రాలపై ఆధారపడిన కార్యక్రమయుత బోధనను ఇలా అంటారు

(A) సాఫ్ట్‌వేర్ అభ్యసనం

(B) ప్రేరణ

(C) పునర్బలనం

(D) క్రమబద్ధ కార్యక్రమీకరణం

9. వాక్య పూరణ నికషలు దీన్ని మాపనం చేసే లక్ష్యాత్మక నికషలు

(A) గుర్తించే సామర్థ్యం

(B) వాక్య జ్ఞానం

(C) సంసర్గ నైపుణ్యం

(D) తిరిగి జ్ఞప్తికి తెచ్చుకొనే సామర్థ్యం

10. Teaching is best described as a

(A) Occupation

(B) Vocation

(C) Profession

(D) Career

11. The chief objective of teaching is

(A) Transmission of existing knowledge

(B) Stimulate curiosity of students to discover knowledge

(C) Help children to do well in examinations

(D) To facilitate research

12. A "Good" learner is one who

(A) Listens attentively to teachers

(B) Has a questioning frame of mind

(C) Spends considerable time in library

(D) Prepares well for examination

10. బోధనను వర్ణించడంలో ఈ మాట ఉత్తమమైనది

(A) ఉద్యోగం (occupation)

(B) పని (vocation)

(C) వృత్తి (profession)

(D) జీవనక్రమం (career)

11. బోధనకు ప్రధాన లక్ష్యం

(A) ఉన్న జ్ఞానాన్ని ప్రసారం చేయడం

(B) జ్ఞానాన్ని కనుక్కోవడం కోసం విద్యార్థులలో కుతూహలాన్ని రేకెత్తించడం

(C) పరీక్షలలో విద్యార్థుల ప్రదర్శన మెరుగ్గా ఉండటానికి తోడ్పడడం

(D) పరిశోధనను సౌలభ్యపరచడం

12. యోగ్యుడైన అభ్యాసకుడు

(A) ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినేవాడు

(B) ప్రశ్నించే ధోరణి కలిగినవాడు

(C) గ్రంథాలయంలో గణనీయమైన కాలాన్ని గడిపేవాడు

(D) పరీక్షకు బాగా సిద్ధమయ్యేవాడు

Read the following passage and answer question numbers from **13** to **18** :

Often, as I (Nehru) wandered from meeting to meeting, I spoke to my audience of this India of ours, of Hindustan and of Bharata, the old Sanskrit name derived from the mythical founder of the race.

Sometimes as I reached a gathering, a great roar of welcome would greet me : Bharat Mata Ki Jai – 'Victory to Mother India'. I would ask them unexpectedly what they meant by that cry, who was this Bharat Mata, Mother India, whose victory they wanted ? My question would amuse them and surprise them, and then, not knowing exactly what to answer they would look at each other and at me. I persisted in my questioning. At last a vigorous Jat, wedded to the soil from immemorial generations, would say that it was the dharti, the good earth of India, that they meant. What earth ? Their particular village patch, or all the patches in the district or province, or in the whole of India ? And so question and answer went on, till they would ask me impatiently to tell them all about it. I would endeavour to do so and explain that India was all this that they had thought, but it was much more. The mountains and the rivers of India, and the forests and the broad fields, which gave us food, were all dear to us, but what counted ultimately were the people of India, people like them and me, who were spread out all over this vast land. Bharat Mata, Mother India, was essentially these millions of people, and victory to her meant victory to these people. You are parts of this Bharat Mata, I told them, you are in a manner yourselves, Bharath Mata and as this idea slowly soaked into their brains, their eyes would light up as if they had made a great discovery.

కింది పాఠ్యాన్ని చదివి **13** నుండి **18** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి

తరచూ ఒక సభ నుండి ఒక సభకు వెళ్తూ ఆ సభల్లో నా (నెహ్రూ) శ్రోతలకు మన ఈ ఇండియా గురించి, హిందుస్తాన్ గురించి, పురాణాలలో ఈ జాతికి మూలపురుషుడైన వ్యక్తి వల్ల ఏర్పడిన సంస్కృత నామం భారతదేశం గురించి చెప్పాను.

కొన్ని సార్లు నేనొక సభకు వెళ్లినప్పుడు నాకు స్వాగత చిహ్నంగా 'భారత్ మాతా కీ జై' అని సభాసదులు పెద్దగా నినాదంచేస్తారు. ఈ నినాదానికి అర్థమేమిటని, మీరు ఎవరి విజయం కోరుతున్నారో ఆ భారతమాత ఎవరని వాళ్లని అడుగుతాను. వాళ్లు నానుండి ఇటువంటి ప్రశ్న వస్తుందని ఊహించరు. నా ప్రశ్న వాళ్లకు వింత గొల్పుతుంది, ఆశ్చర్యం కలిగిస్తుంది, తర్వాత ఏం సమాధానం చెప్పాలో సరిగ్గా అర్థంకాక వాళ్లు ఒకళ్లనొకళ్లు చూసుకుంటారు, నా వైపు చూస్తారు. నేను నా ప్రశ్న అడుగుతూనే ఉన్నాను. చివరికి ఒక ఉత్సాహవంతుడైన జాట్, అనంత కాలంనుండి తరతరాలుగా భూమిని అంటిపెట్టుకొని ఉన్నవాడు 'భూమి' అని సమాధానం చెప్తాడు. మేమనుకుంటున్నది ఇండియా అనే సుక్షేత్రం అంటాడు. ఏం భూమి ? మీ ఊరి నేలా ? మీ జిల్లా అంతటా, రాష్ట్రమంతటా, లేదా భారతదేశమంతటా ఉన్న భూమి భాగాలా ? ఇలా ప్రశ్నలూ జవాబులూ సాగుతాయి, చివరికి వాళ్లు అసహనంగా దాన్ని గురించి సవివరంగా చెప్పమని అడిగేంతవరకూ. నేను ప్రయత్నం మొదలుపెడతాను. భారతదేశమంటే ఇదీ, అదీ, వాళ్లనుకునేదంతా, కానీ అంతకంటే చాలా ఎక్కువ కూడా అని. భారతదేశంలోని పర్వతాలూ, నదులూ, అడవులూ, మనకు తిండిపెట్టే విశాలమైన పంట పొలాలూ అన్నీ మనకు ప్రియమైనవే. కానీ అన్నింటికంటే ముఖ్యం భారత ప్రజలు, ఈ విశాలమైన భూమిమీద వ్యాపించి ఉన్న నాలాంటి, మీలాంటి వాళ్లు. భారత మాత అంటే ఈ లక్షలాది ప్రజలు. భారతమాతకు జయం అంటే ఈ ప్రజలందరికీ జయం. భారతమాతలో భాగాలు మీరు. ఒకరకంగా మీరే భారతమాత. ఈ ఆలోచన మెల్లగా వాళ్ల మెదళ్లలో నాటుకు పోయేటప్పటికి ఏదో ఒక గొప్ప విషయాన్ని కనుక్కున్నట్లు వాళ్ల కన్నులు వెలిగిపోతాయి.

13. When the villagers were questioned on their concept of 'Dharti', one of the following answers was not included

(A) Village patch

(B) All patches of the district

(C) Mother Earth

(D) Whole of India

14. Which part of Dharti gives us food ?

(A) Mountains (B) Rivers

(C) Forests (D) Broad fields

15. Victory to 'Bharat Mata' means, victory to

(A) People of the village

(B) All the people of India

(C) Millions of people

(D) Freedom fighters of India

16. What was the great discovery made by the villagers ?

(A) We are all Bharat Mata

(B) Mother Earth is Bharat Mata

(C) Mountains, rivers, forests and fields are Bharat Mata

(D) The good earth of India is Bharat Mata

17. How did people greet Nehru when he went to address them ? They greeted him with

(A) Bharat Mata Ki Jai

(B) Victory to Mother India

(C) Jai Bharat Mata Ki

(D) Victory to Bharat Mata

18. Who was the person that gave the reply : Bharat Mata means "Dharti" ?

(A) everybody (B) a Jat

(C) a stranger (D) Nehru himself

13. 'భూమి' అంటే ఏమిటని అడిగినప్పుడు వారి జవాబుల్లో కింది వాటిలో ఒకటి లేదు

(A) గ్రామ భూ భాగం

(B) జిల్లాలోని భూ భాగాలన్నీ

(C) భూ మాత

(D) మొత్తం భారత దేశం

14. మనకు తిండినిచ్చే భూమి భాగం ఏది ?

(A) పర్వతాలు

(B) నదులు

(C) అడవులు

(D) విశాలమైన పొలాలు

15. 'భారత మాతా కీ జై' అంటే జయం వీరికి

(A) గ్రామ ప్రజలకు

(B) భారత ప్రజలందరికీ

(C) లక్షలాది ప్రజలకు

(D) భారత స్వాతంత్ర్య పోరాట యోధులకు

16. గ్రామస్థులు కనుక్కున్న గొప్ప విషయం ఏమిటి ?

(A) భారత మాత అంటే మనమందరమూ

(B) మాతృభూమి భారతమాత

(C) పర్వతాలు, నదులు, అడవులు, పొలాలు భారతమాత

(D) భారత దేశపు సుక్షేత్రం భారతమాత

17. ప్రజలనుద్దేశించి ప్రసంగించడానికి నెహ్రూ వెళ్లినప్పుడు వాళ్లు ఆయనకిలా స్వాగతం చెప్పారు

(A) భారత్ మాతా కీ జై

(B) విక్టరీ టు మదర్ ఇండియా

(C) జై భారత్ మాతా కీ

(D) విక్టరీ టు భారత్ మాతా

18. భారత మాత అంటే 'భూమి' అని సమాధానం చెప్పిన వ్యక్తి

(A) ప్రతి ఒక్కరూ (B) ఒక జాట్

(C) ఒక ఆగంతకుడు (D) నెహ్రూయే

19. In a certain code CLOCK is KCOLC. How is STEPS written in the same code ?

(A) SPEST (B) SPSET

(C) SPETS (D) SEPTS

20. In the sequence of numbers

5, 8, 13, X, 34, 55, 89, ....

the value of X is

(A) 20

(B) 21

(C) 23

(D) 29

21. The letters in the first set have certain relationship. On the basis of this relationship, make the right choice for the second set

BF : GK : : LP : ?

(A) JK

(B) QU

(C) VW

(D) RQ

22. Select the pair of words which is different from the others

(A) Hard and soft

(B) Hot and cold

(C) Come and arrive

(D) Right and wrong

23. In an examination 25% of the candidates failed in Mathematics and 12% in English. If 10% of the candidates failed in both the subjects and 292 passed in both the subjects, the total number of candidates appeared in the examination was

(A) 300 (B) 400

(C) 460 (D) 500

19. ఒక ప్రత్యేక కోడ్‌లో CLOCK – KCOLC అవుతుంది అదే కోడ్‌లో STEPS ను ఎలా రాస్తారు ?

(A) SPEST (B) SPSET

(C) SPETS (D) SEPTS

20. 5, 8, 13, X, 34, 55, 89,.... అన్న సంఖ్యల వరుసలో X విలువ

(A) 20

(B) 21

(C) 23

(D) 29

21. మొదటి సెట్టులోని అక్షరాలకు ఒక సంబంధం ఉంది. ఆ సంబంధం మీద ఆధారపడి రెండవ సెట్టులోని అక్షరాలను సరిగా ఎంపిక చేయండి

BF : GK : : LP : ?

(A) JK

(B) QU

(C) VW

(D) RQ

22. తక్కిన పదాల జతల కంటే భిన్నమైన పదాల జతను గుర్తించండి

(A) దృఢ, మృదు

(B) ఉష్ణ, శీతల

(C) వచ్చు, చేరు

(D) ఒప్పు, తప్పు

23. ఒక పరీక్షలో 25% అభ్యర్థులు గణితంలో అనుత్తీర్ణులయ్యారు, 12% ఆంగ్లంలో అనుత్తీర్ణులయ్యారు. 10% విద్యార్థులు రెండు సబ్జెక్టుల్లోనూ అనుత్తీర్ణులై 292 మంది రెండు సబ్జెక్టుల్లోనూ ఉత్తీర్ణులైనట్లయితే మొత్తం పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య

(A) 300

(B) 400

(C) 460

(D) 500

**24.** If 5472 = 9, 6342 = 6 and 7584 = 6, what is 9236 ?

(A) 2

(B) 3

(C) 4

(D) 5

**25.** Of the total energy consumption in India, domestic consumption is in the range of

(A) 10 to 15 percent

(B) 25 to 40 percent

(C) 40 to 60 percent

(D) 60 to 70 percent

**26.** Identify from the following the disease which is independent of pollution

(A) Tuberculosis

(B) Bronchitis

(C) Peptic ulcer

(D) Gastroenteritis

**27.** Identify the fossil fuels from the following contributors to global warming

(i) Coal

(ii) Oil

(iii) Gas

(iv) Bio-waste

(A) (i), (ii) and (iii)

(B) (ii), (iii) and (iv)

(C) (iii), (iv) and (i)

(D) (i), (ii) and (iv)

**24.** 5472 = 9, 6342 = 6, 7584 = 6 అయితే 9236 = ?

(A) 2

(B) 3

(C) 4

(D) 5

**25.** భారతదేశం మొత్తం విద్యుద్వినియోగంలో గృహావసరాలకు వినియోగం ఈ పరిధిలో ఉంటుంది

(A) 10 నుండి 15 శాతం

(B) 25 నుండి 40 శాతం

(C) 40 నుండి 60 శాతం

(D) 60 నుండి 70 శాతం

**26.** కింది రోగాలలో కాలుష్యానికి సంబంధం లేని రోగాన్ని గుర్తించండి

(A) క్షయ

(B) బ్రాంకైటిస్ (రొమ్ముపడిసెం)

(C) జఠరగ్రంథి సంబంధమైన పుండు

(D) గ్యాస్ట్రో ఎంటరైటిస్

**27.** భూగోళ తాపం పెరగడానికి (Global warming) హేతువులైన కిందివాటిలో శిలాజ ఇంధనాలేవి ?

(i) బొగ్గు

(ii) చమురు

(iii) సహజ వాయువు

(iv) జీవ వ్యర్థ ఇంధనాలు

(A) (i), (ii) మరియు (iii)

(B) (ii), (iii) మరియు (iv)

(C) (iii), (iv) మరియు (i)

(D) (i), (ii) మరియు (iv)

**28.** Match the following :

| | I | | II |
|---|---|---|---|
| (a) | Hydro-Electric source of Energy | (p) | Depleting source of raw material |
| (b) | Solar Energy | (q) | Expensive per unit cost |
| (c) | Thermal Energy | (r) | Difficult to get raw materials |
| (d) | Nuclear Energy | (s) | Sustainable source |

(A) (aq) (br) (cs) (dp)

(B) (ar) (bs) (cp) (dq)

(C) (aq) (bs) (cp) (dr)

(D) (ar) (bp) (cs) (dq)

**29.** Identify the chief sources of pollution from the following :

(A) Autorickshaws, lorries and coal operated trains

(B) Food, air and water

(C) Uncovered sewage tracks, tank-beds of stagnant ponds and public wells

(D) Hotels, hospitals and cremation grounds

**30.** The slogan 'A tree for each child' was coined for

(A) Social Forestry Programme

(B) Clean Air Programme

(C) Social Conservation Programme

(D) Environmental Protection Programme

**28.** కింది వాటిని జతపరచండి

| | I | | II |
|---|---|---|---|
| (a) | జల విద్యుత్ శక్తి వనరు | (p) | ముడి సరుకుల వనరు తగ్గిపోవడం |
| (b) | సౌరశక్తి | (q) | యూనిట్ ధర ఖర్చు ఎక్కువ |
| (c) | థర్మల్ విద్యుత్ | (r) | ముడి సరుకులు సంపాదించడం కష్టం |
| (d) | అణు విద్యుత్ | (s) | పరిపోషిత వనరు |

(A) (aq), (br), (cs), (dp)

(B) (ar), (bs), (cp), (dq)

(C) (aq), (bs), (cp), (dr)

(D) (ar), (bp), (cs), (dq)

**29.** కింది వాటిలో ప్రధాన కాలుష్య కారకాలను గుర్తించండి

(A) ఆటోరిక్షాలు, లారీలు, బొగ్గు వాడే రైళ్లు

(B) ఆహారం, గాలి, నీళ్లు

(C) మూతలు లేని మురికి కాలువలు, నీరు నిలిచి ఉన్న చెరువు గర్భాలు, ఊరిబావులు

(D) హోటళ్లు, ఆసుపత్రులు, శవదహన వాటికలు

**30.** "ప్రతి పిల్లవాడికీ ఒక చెట్టు" అన్న నినాదాన్ని ఏర్పరచడానికి కారణం

(A) సామాజిక అడవుల కార్యక్రమం

(B) స్వచ్ఛమైన గాలి కార్యక్రమం

(C) సామాజిక సంరక్షణ కార్యక్రమం

(D) పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

31. Which of the following sources of data can be classified as a primary source of data ?

(A) Data available in UGC reports

(B) Data collected by interviews of UGC experts

(C) Data available from socio-cultural tables of census of India, 2011

(D) Data on Educated unemployment available in Directorate of Employment and Training

32. External and internal criticism of data is a standard measure engaged for validation of data in

(A) Historical Research

(B) Philosophical Research

(C) Descriptive Research

(D) Experimental Research

31. క్రింది దత్తాంశ వనరుల్లో దత్తాంశ ప్రాథమిక వనరుగా వర్గీకరింపదగినది

(A) యుజిసి నివేదికల్లో లభ్యమయ్యే దత్తాంశం

(B) యుజిసి నిపుణుల ఇంటర్వ్యూల ద్వారా సేకరించిన దత్తాంశం

(C) భారత జనగణన, 2011 సామాజిక–సాంస్కృతిక పట్టికల నుండి లభ్యమయ్యే దత్తాంశం

(D) ఉపాధి, శిక్షణ సంచాలకుల కార్యాలయం నుండి లభ్యమయ్యే విద్యావంతులైన నిరుద్యోగులకు సంబంధించిన దత్తాంశం

32. దత్తాంశం యొక్క బాహ్య, అంతర్గత విమర్శ ఈ దత్తాంశ మూల్యీకరణలో ప్రామాణిక కొలమానం

(A) చారిత్రిక పరిశోధన

(B) తత్త్వశాస్త్ర పరిశోధన

(C) వర్ణనాత్మక పరిశోధన

(D) ప్రయోగాత్మక పరిశోధన

33. Identify the parameter which does not measure central tendency among the following parameters

(A) Statistical mean

(B) Arithmetic mean

(C) Mode

(D) Average deviation

34. Which of the following is not a measure of dispersion ?

(A) Quartile Deviation

(B) Standard Deviation

(C) Kurtosis

(D) Chi-square

35. The Universe for a research study comprises of 60000 students from rural and urban colleges, boys and girls, students of various social groups. Identify the best method of sampling.

(A) Purposive sampling

(B) Stratified sampling

(C) Quota sampling

(D) Stratified random sampling

33. కింది పరామితుల్లో కేంద్రీయ ప్రవృత్తిని కొలవని పరామితిని గుర్తించండి

(A) సాంఖ్యక మధ్యమం

(B) అంక మధ్యమం

(C) బాహుళకం

(D) సగటు విచలనం

34. కింది వాటిలో వ్యాపన మాపకం కానిది

(A) చతుర్థాంశ విచలనం

(B) ప్రామాణిక విచలనం

(C) కకుదత

(D) కై స్క్వేర్

35. ఒక పరిశోధన అధ్యయనం కోసం విశ్వం (universe) అంటే గ్రామీణ, పట్టణ ప్రాంత కళాశాలల్లో చదువుకునే వివిధ సామాజిక సమూహాలకు చెందిన 60000 మంది బాల బాలికలు. అత్యుత్తమ ప్రతి చయన (sampling) పద్ధతిని గుర్తించండి


(A) ఉద్దేశ్య పూర్వక ప్రతిచయనం (purposive sampling)


(B) స్తరీకృత ప్రతిచయనం (stratified sampling)


(C) కోటా ప్రతిచయనం (Quota sampling)


(D) స్తరీకృత యాదృచ్ఛిక ప్రతిచయనం (stratified random sampling)

**36.** There are 600 students in a college. 325 are boys and 275 are girls, each represented by a big circle, out of which 50 boys and 40 girls are from rural areas, represented by a small circle. Which of the following diagram best represents the distribution in the college ?

(A) 

(B) 

(C) 

(D) 

OR

**For visually handicapped candidates :**

**36.** Data in tables of a research report show that 20 out of 60 students in the first year of B.A. class of a college are girls. On a particular day of visit it is observed that 12 students are absent of whom 08 are girls. Attendance behaviour is poorer among girls than others. This observation is a case of


(A) Deductive logic


(B) Transductive logic


(C) Inductive logic


(D) Inferential logic

**36.** ఒక కళాశాలలో 600 విద్యార్థులున్నారు. 325 మంది బాలురు, 275 మంది బాలికలు. బాలురు, బాలికలకు ఒక్కొక్క వృత్తం ప్రతినిధి. బాలురలో 50 మంది, బాలికలలో 40 మంది గ్రామీణ ప్రాంతానికి చెందినవారు. వీరిని మరొక చిన్న వృత్తంతో సూచించడం జరిగింది. కింది పటాలలో కళాశాలలోని విద్యార్థుల వ్యాప్తిని అత్యుత్తమంగా ప్రదర్శించే పటం ఏది ?

(A) 

(B) 

(C) 

(D) 

లేదా

**దృష్టిలోపం ఉన్న విద్యార్థుల కోసం**

**36.** ఒక పరిశోధన నివేదికలోని పట్టికల్లోని దత్తాంశం ఒక కళాశాలలోని బి.ఏ. ప్రథమ తరగతి చదివే 60 మంది విద్యార్థుల్లో 20 మంది బాలికలని చెప్తుంది. కళాశాలను సందర్శించిన ఒక ప్రత్యేక దినాన 12 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు అందులో 08 మంది బాలికలైనట్లు గమనించడం జరిగింది. ఇతరులలో కంటే బాలికలలో హాజరు ప్రవర్తన లోపభూయిష్ఠంగా ఉంది. ఈ గమనికను దీనికి సంబంధించిన అంశంగా గుర్తించవచ్చు.

(A) నిగమన తర్కం (Deductive logic)

(B) ట్రాన్స్‌డక్టివ్ తర్కం

(C) ఆగమన తర్కం (Inductive logic)

(D) ఇన్ఫరెన్షియల్ తర్కం

**37.** Match the following activities :

| I | II |
|---|---|
| (a) Print media | (p) Kuchipudi Dance |
| (b) Electronic media | (q) Telugu News Paper |
| (c) Folk media | (r) Tele conferencing by IGNOU |
| (d) Mass media | (s) Street plays |

(A) (aq) (br) (cs) (dp)

(B) (ar) (bp) (cq) (ds)

(C) (aq) (br) (dp) (cs)

(D) (aq) (br) (cp) (ds)

**38.** 2 GB RAM, 3MB RAM, are common terms used while checking on the efficiency of a computer. RAM means

(A) Read All Materials

(B) Random Access Materials

(C) Random Access Memory

(D) Reliable Access Memory

**39.** You need to send an executive summary of 12 pages of a report of 120 pages on ICT in college education to 20 experts in the field by E-Mail. Identify the appropriate sequence from the following steps

(i) E-Mail Id

(ii) Attachment

(iii) Send

(iv) Compose

(A) (i), (ii), (iii) and (iv)

(B) (iv) , (i), (ii) and (iii)

(C) (iii), (iv), (i) and (ii)

(D) (iv), (ii), (i) and (iii)

**37.** కింది కృత్యాలను జతపరచండి

| I | II |
|---|---|
| (a) ముద్రణా మాధ్యమాలు | (p) కూచిపూడి నృత్యం |
| (b) ఎలెక్ట్రానిక్ మాధ్యమాలు | (q) తెలుగు వార్తా పత్రిక |
| (c) జానపద మాధ్యమాలు | (r) IGNOU టెలికాన్ఫరెన్సింగ్ |
| (d) జన మాధ్యమాలు | (s) వీధి నాటకాలు |

(A) (aq), (br), (cs), (dp)

(B) (ar), (bp), (cq), (ds)

(C) (aq), (br), (dp), (cs)

(D) (aq), (br), (cp), (ds)

**38.** 2 GB RAM, 3MB RAM అన్నవి కంప్యూటర్ సామర్థ్యాన్ని పరిశీలించే సందర్భంలో వాడే సాధారణ పరిభాషలు. RAM అంటే

(A) రీడ్ ఆల్ మెటీరియల్స్

(B) రాండమ్ యాక్సెస్ మెటీరియల్స్

(C) రాండమ్ యాక్సెస్ మెమొరీ

(D) రెలియబుల్ యాక్సెస్ మెమొరీ

**39.** కళాశాల విద్యలో ఐసిటి మీద 120 పేజీల నివేదికలో 12 పేజీల ఎక్జిక్యూటివ్ సారాంశాన్ని ఈ రంగంలోని 20 మంది నిపుణులకు నీవు ఇ–మెయిల్ ద్వారా పంపాలి. కింది సోపానాల సముచిత క్రమాన్ని గుర్తించండి

(i) ఇ–మెయిల్ ఐడి

(ii) అటాచ్‌మెంట్

(iii) సెండ్

(iv) కంపోజ్

(A) (i), (ii), (iii) మరియు (iv)

(B) (iv) , (i), (ii) మరియు (iii)

(C) (iii), (iv), (i) మరియు (ii)

(D) (iv), (ii), (i) మరియు (iii)

**40.** Information Technology is the generic name performing the following functions

(A) Data storage

(B) Data retrieval

(C) Data communication

(D) All of above

**41.** Information is stored in a computer in

(A) Random Access Memory

(B) CD-ROM

(C) Read Only Memory

(D) All of above

**42.** The best economic method of Data Processing is

(A) Batch processing

(B) Transaction processing

(C) Distributed processing

(D) Real time processing

**43.** Identify any three common problems of distance education courses from the following :

(i) Study materials are not easily available

(ii) Study centres are not adequately equipped

(iii) Academic guidance and counselling by expert teams is inadequate

(iv) There is no regular personal contact with teachers

(A) (i), (ii) and (iii)

(B) (ii), (iii) and (iv)

(C) (iii), (iv) and (i)

(D) (i), (ii) and (iv)

**40.** కింది ప్రయోజనాలను నిర్వహించే దాని సాధారణ నామం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

(A) దత్తాంశం నిలువ

(B) దత్తాంశాన్ని తిరిగి పొందడం

(C) దత్తాంశ ప్రసారణ

(D) పైవన్నీ

**41.** కంప్యూటర్‌లో సమాచారాన్ని ఇందులో నిలువ చేస్తారు

(A) రాండమ్ యాక్సెస్ మెమొరీ

(B) సిడి – ఆర్ఓఎం

(C) రీడ్ ఓన్లీ మెమొరీ

(D) పైవన్నీ

**42.** డేటా ప్రాసెసింగులో అత్యంత పొదుపైన పద్ధతి

(A) బ్యాచ్ ప్రాసెసింగ్

(B) ట్రాన్సాక్షన్ ప్రాసెసింగ్

(C) డిస్ట్రిబ్యూటెడ్ ప్రాసెసింగ్

(D) రియల్ టైం ప్రాసెసింగ్

**43.** దూర విద్యాకోర్సులు ఎదుర్కొనే మూడు సాధారణ సమస్యలను కిందివాటి నుండి గుర్తించండి

(i) అధ్యయన సామగ్రి తేలికగా లభ్యం కాకపోవడం

(ii) అధ్యయన కేంద్రాలు తగినంతగా సాధన సంపత్తి కలిగి ఉండక పోవడం

(iii) నిపుణుల జట్ల ద్వారా విద్యాత్మక మార్గదర్శనం, సలహాలు తగినంత లభ్యం కాకపోవడం

(iv) అధ్యాపకులతో క్రమబద్ధమైన వ్యక్తిగత సంబంధం లేకపోవడం

(A) (i), (ii) మరియు (iii)

(B) (ii), (iii) మరియు (iv)

(C) (iii), (iv) మరియు (i)

(D) (i), (ii) మరియు (iv)

**44.** Corporate Governance in Higher Education means

(A) Governance of Colleges/Universities by Corporate Houses (industries)

(B) Participation of university faculty in governance of Colleges/Universities

(C) Inclusion of Corporate Houses as members on governing councils of Colleges/Universities

(D) Financing of Universities/Colleges by Corporate Houses

**45.** The famous statement 'Tolerance, Humanism and Universal Reason' are the values symbolised by University Education was made by

(A) Mahatma Gandhi

(B) Dr. D.C. Kothari

(C) Jawaharlal Nehru

(D) Rabindranath Tagore

**46.** Identify the pure discipline of knowledge as against applied disciplines

(A) Medical Education

(B) Technical Education

(C) Management Education

(D) General Education

**47.** ICSSR means

(A) Indian Centre for Science and Society Research

(B) Indian Council of Social Sciences Research

(C) Indian Conference of Social Sciences Research

(D) Indian Council for Science, Society and Rehabilitation

**44.** ఉన్నత విద్యలో కార్పొరేట్ పాలన అంటే

(A) కళాశాలలు/విశ్వవిద్యాలయాలను పరిశ్రమల యాజమాన్యాలు నిర్వహించడం

(B) కళాశాలలు/విశ్వవిద్యాలయాల పాలనలో విశ్వవిద్యాలయ బోధనా సిబ్బంది భాగస్వామ్యం

(C) కళాశాలలు/విశ్వవిద్యాలయాల పాలక సంస్థలలో పరిశ్రమల యాజమాన్యాలకు సభ్యత్వం కల్పించడం

(D) కళాశాలలు/విశ్వవిద్యాలయాలకు పారిశ్రామిక సంస్థలు ఆర్థిక వనరులు కూర్చడం

**45.** 'సహనం, మానవత్వం, సార్వజనిక అభిప్రాయం' అన్నవి విశ్వవిద్యాలయ విద్యకు ప్రతీకలైన విలువలన్న ప్రసిద్ధ వాక్యం ఈయనది

(A) మహాత్మాగాంధీ

(B) డా. డి.సి. కొఠారి

(C) జవహర్లాల్ నెహ్రూ

(D) రబీంద్రనాథ్ టాగోర్

**46.** అనుప్రయుక్త జ్ఞాన శాఖలతో పోల్చినప్పుడు శుద్ధమైన కేవల జ్ఞాన శాఖ

(A) వైద్యవిద్య

(B) సాంకేతిక విద్య

(C) మేనేజ్‌మెంట్ విద్య

(D) సాధారణ విద్య

**47.** ICSSR అంటే

(A) ఇండియన్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ సొసైటీ రీసెర్చ్

(B) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్

(C) ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్

(D) ఇండియన్ కౌన్సిల్ ఫర్ సైన్స్, సొసైటీ అండ్ రిహాబిలిటేషన్

48. NAAC means

(A) National Assessment and Accreditation Council

(B) National Assessment and Accreditation Centre

(C) National Aviation and Aeronautics Centre

(D) National Accreditation and Accountability Council

49. Effective classroom communication of a teacher depends upon three of the following four qualities. They are

(i) Content mastery

(ii) Clarity in language teaching

(iii) Consistency in presentation

(iv) Completing portions in time

(A) (i), (ii) and (iii)

(B) (i), (ii) and (iv)

(C) (ii), (iii) and (iv)

(D) (iii), (iv) and (i)

50. Three of the following four attributes of a teacher will become barriers in effective communication. Identify them

(i) Pronunciation of the teacher

(ii) Caste status of a teacher

(iii) Facial expressions of the teacher

(iv) Choice of words

(A) (i), (ii) and (iii)

(B) (ii), (iii) and (iv)

(C) (iii), (iv) and (i)

(D) (i), (ii) and (iv)

48. NAAC అంటే

(A) నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్

(B) నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ సెంటర్

(C) నేషనల్ ఏవియేషన్ అండ్ ఏరోనాటిక్స్ సెంటర్

(D) నేషనల్ అక్రెడిటేషన్ అండ్ అకౌంటబిలిటీ కౌన్సిల్

49. తరగతి గదిలో ఉపాధ్యాయుని ప్రభావవంతమైన భావ ప్రసరణ ఈ కింది నాలుగు గుణాలలో మూడింటి పై ఆధారపడి ఉంటుంది

(i) విషయ పాండిత్యం

(ii) బోధనాభాషలో స్పష్టత

(iii) పాఠ్యాంశ ప్రదర్శనలో పొందిక

(iv) నిర్ణీత వ్యవధిలో పాఠ్యాంశాలు పూర్తి చేయడం

(A) (i), (ii) మరియు (iii)

(B) (i), (ii) మరియు (iv)

(C) (ii), (iii) మరియు (iv)

(D) (iii), (iv) మరియు (i)

50. ప్రభావవంతమైన భావ ప్రసరణలో ఉపాధ్యాయునికి కింది నాలుగు లక్షణాలలో మూడు అడ్డంకులు, అవి

(i) ఉపాధ్యాయుని ఉచ్చారణ

(ii) ఉపాధ్యాయుని కులం హోదా

(iii) ఉపాధ్యాయుని ముఖకవళికలు

(iv) పదాల ఎంపిక

(A) (i), (ii) మరియు (iii)

(B) (ii), (iii) మరియు (iv)

(C) (iii), (iv) మరియు (i)

(D) (i), (ii) మరియు (iv)

**51.** Match the following behaviours of teachers with their communication-type

| Behaviours | Type |
|---|---|
| (a) Teacher asks a question | (p) Symbolic |
| (b) Teacher writes a diagram on the black board | (q) Digital |
| (c) Teacher shows a CD to children | (r) Written |
| (d) Teacher beckons a student to draw a graph on the black board | (s) Oral |

(A) (aq), (br), (cs) and (dp)

(B) (ar), (bs), (cp) and (dq)

(C) (as), (br), (cq) and (dp)

(D) (ap), (bq), (cr) and (ds)

**52.** The technique adopted to find out the level of acceptability of an individual by members of a group is

(A) Personality testing

(B) Projective techniques

(C) Psychometry

(D) Sociometry

**51.** కింది ఉపాధ్యాయుల ప్రవర్తనలను వారి భావప్రకటన పద్ధతులతో సరిగా జత చేయండి

| ప్రవర్తనలు | పద్ధతి |
|---|---|
| (a) ఉపాధ్యాయుడు ప్రశ్న అడుగుతాడు | (p) ప్రతీకాత్మక |
| (b) నల్లబల్ల పై ఉపాధ్యాయుడు పటంగీస్తాడు | (q) డిజిటల్ |
| (c) ఉపాధ్యాయుడు పిల్లలకు ఒక సిడి చూపిస్తాడు | (r) లిఖిత పూర్వక |
| (d) ఉపాధ్యాయుడు విద్యార్థిని నల్లబల్ల పై ఒక గ్రాఫ్ గీయమని సైగ చేస్తాడు | (s) మౌఖిక |

(A) (aq), (br), (cs) మరియు (dp)

(B) (ar), (bs), (cp) మరియు (dq)

(C) (as), (br), (cq) మరియు (dp)

(D) (ap), (bq), (cr) మరియు (ds)

**52.** ఒక సమూహంలోని సభ్యులు ఒక వ్యక్తిని సమ్మతించే స్థాయిని తెలుసుకోవడానికి అవలంబించే పద్ధతి

(A) వ్యక్తిత్వ పరీక్ష

(B) ప్రక్షేపక పద్ధతులు

(C) మనో విశ్లేషణాత్మక మితి

(D) సాంఘిక మితి

**53.** Some of the following constraints are faced by first generation learners in college and university. Identify them.

(i) Sub-optimal command over English Language

(ii) Divergences in pronunciation of words

(iii) Not being pro-active in conversations

(iv) Not having proper height and weight

(A) (i), (ii) and (iii)

(B) (ii), (iii) and (iv)

(C) (iii), (iv) and (i)

(D) (iv), (i) and (ii)

**54.** Who among the following distinguished scholars is considered as the father of communication science ?

(A) B. F. Skinner

(B) Jerome Bruner

(C) Wilbur Schramm

(D) Kurt Lewin

**55.** Five persons P, Q, R, S and T were travelling in a car. There were two ladies in the group. Of the three who knew car driving, one was a lady. There was one couple, of which only the wife could drive the car. P is brother of S. Q, wife of S, drove at the beginning. T drove at the end.

Who was the other lady in the group ?

(A) T

(B) S

(C) R

(D) Data inadequate

**53.** కళాశాలలోనూ, విశ్వవిద్యాలయంలోనూ తొలితరం అభ్యాసకులు ఎదుర్కొన్న కొన్ని అవరోధాలు కింద ఉన్నాయి. వాటిని గుర్తించండి

(i) ఆంగ్లభాషపై తగినంత అధికారం లేకపోవడం

(ii) పదాల ఉచ్ఛారణలో విభిన్నత

(iii) సంభాషణల్లో క్రియాశీలంగా ఉండక పోవడం

(iv) తగినంత ఎత్తూ, బరువూ లేక పోవడం

(A) (i), (ii) మరియు (iii)

(B) (ii), (iii) మరియు (iv)

(C) (iii), (iv) మరియు (i)

(D) (iv), (i) మరియు (ii)

**54.** కింది సుప్రసిద్ధ విద్వాంసులలో కమ్యూనికేషన్ శాస్త్ర పితగా భావింపబడే వ్యక్తి ఎవరు ?

(A) బి.ఎఫ్. స్కిన్నర్

(B) జెరోమ్ బ్రూనర్

(C) విల్బర్ ష్రామ్

(D) కర్ట్ లెవిన్

**55.** P, Q, R, S, T అనే అయిదుగురు వ్యక్తులు ఒక కారులో ప్రయాణిస్తున్నారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. కారు నడపడం వచ్చిన ముగ్గురిలో ఒకరు స్త్రీ. ఒక భార్యాభర్తల జంట ఉంది. ఈ జంటలో భార్యకు మాత్రమే కారునడపడంవచ్చు. P – S కు సోదరుడు. Q – S కు భార్య. ఆమె ప్రారంభంలో కారు నడిపింది. T చివరిలో కారు నడిపాడు. ఈ సమూహంలో రెండవ స్త్రీ ఎవరు ?

(A) T (B) S

(C) R (D) ఆధారాలు అసమగ్రం

**56.** All the students are boys. All boys are dancers. Which of the following inferences definitely follows from the above two statements ?

(A) All dancers are boys

(B) All boys are students

(C) All dancers are students

(D) All students are dancers

**57.** If a rectangle were called a circle, a circle a point, a point a triangle and a triangle a square, the shape of a wheel is

(A) Rectangle (B) Circle

(C) Point (D) Triangle

**58.** Manisha is eleventh from either end of a row of girls. How many girls are there in that row ?

(A) 19 (B) 20

(C) 21 (D) 22

**59.** A student who completes any graduate studies course shall develop three of the following four essential attributes. They are

(i) A questioning frame of mind

(ii) Skills of survey techniques

(iii) Good communication skills

(iv) Sensitivity to social problems

(A) (i), (ii) and (iii) (B) (ii), (iii) and (iv)

(C) (iii), (iv) and (i) (D) (i), (iv) and (ii)

**60.** Identify the verbal test from the given standard tests used in educational research

(A) Make a Picture Story Test (MAPS)

(B) Koh's Block Design Test

(C) Attitude scale

(D) Raven's Progressive Matrices

**56.** విద్యార్థులందరూ బాలురు. బాలురందరూ డాన్సర్లు. పై రెండు స్టేట్‌మెంట్ల ఆధారంగా ఖచ్చితమైన ఊహః

(A) డాన్సర్లందరూ బాలురు

(B) బాలురందరూ విద్యార్థులు

(C) డాన్సర్లందరూ విద్యార్థులు

(D) విద్యార్థులందరూ డాన్సర్లు

**57.** దీర్ఘచతురస్రాన్ని వృత్తమూ, వృత్తాన్ని బిందువూ, బిందువును త్రికోణమూ, త్రికోణాన్ని చతురస్రమూ అనేటట్లయితే ఒక చక్రం ఆకారం

(A) దీర్ఘ చతురస్రం (B) వృత్తం

(C) బిందువు (D) త్రికోణం

**58.** ఒక బాలికల వరుసలో మనీష ఎటునుండి లెక్కపెట్టినా పదకొండవది. ఆ వరుసలో ఎంతమంది బాలికలున్నారు

(A) 19 (B) 20

(C) 21 (D) 22

**59.** గ్రాడ్యుయేట్ కోర్సు పూర్తి చేసిన ప్రతి విద్యార్థి కింది నాలుగు ఆవశ్యక లక్షణాల్లో మూడింటిని అభివృద్ధి చేసుకోవాలి. అవి

(i) ప్రశ్నించే ధోరణి

(ii) సర్వేక్షణ పద్ధతుల్లో నైపుణ్యం

(iii) మంచి భావ ప్రకటన సామర్థ్యాలు

(iv) సామాజిక సమస్యల పట్ల స్పందన స్వభావం

(A) (i), (ii) మరియు (iii)

(B) (ii), (iii) మరియు (iv)

(C) (iii), (iv) మరియు (i)

(D) (i), (iv) మరియు (ii)

**60.** విద్యా పరిశోధనలో ఉపయోగించే ప్రామాణిక నికషల్లో శాబ్దిక నికషను గుర్తించండి.

(A) బొమ్మల కథను తయారు చేసే పరీక్ష (MAPS)

(B) కో బ్లాక్ డిజైన్ పరీక్ష

(C) వైఖరి మాపని

(D) రావెన్ ప్రోగ్రెసివ్ మాత్రికలు

**Space for Rough Work**

Space for Rough Work